# హైడ్రాలిక్ ఎక్స్‌వేటర్ విడుదల

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే: కొత్తగా అభివృద్ధి పరిచిన ఎక్స్110 సూపర్ శ్రేణి హైడ్రాలిక్ ఎక్స్‌వేటర్‌ను కర్ణాటక విపణిలో విడుదల చేస్తున్నామని నిర్మాణ యంత్రోపకరణాల తయారీ సంస్థ టాటా హిటాచి ప్రకటించింది. వీటి ఉత్పత్తికి సంబంధించి ధార్వాడలో ఏర్పాటు చేసిన పరిశ్రమ తన ఉత్పత్తిని ఇప్పటికే ప్రారంభించిందని సంస్థ ప్రతినిధులు ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.